


# సినిమా-బజార్

www.cinemaabazar.com

Telugu Cinema Daily e Paper




ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com

శుక్రవారం 24- జనవరి- 2025








POSTER DESIGNINGS
POSTERS PRINTING
PHOTO CARDS PRINTING
HOARDING (AP)
BUS ADDS
BUS SHELTERS
AUTO ADS
THEATER STANDEE
LOLLI POPS
FLEX PRINTING
METRO PILLER PUBLICITY
BIG SCREENS
DIGITAL PROMOTION
PRINT MEDIA PROMOTION
MOVIE ( PRO )
FILM DISTRIBUTION
OTT & ATT BUSINESS
OVERSEAS BUSINESS
OTHER LANGUAGE BUSINESS
TELUGU TO HINDI, TAMIL, KANNADA, MALAYALAM

RAMBABU
MEDIA HOUSE
Complete Cinema Package

WITH BEST PRICE



rambabumediahouse@gmail.com
Ph: 8019014080
Office: # 8-3-1113/2B,Kesavanagar, Srinagar Colony, Hyderabad -73
amazon prime video | hungama | MX PLAYER | airtel xstream | Vi
DIGITAL SCREENING ASSISTANCE
SANDHYA MOTION PICTURES
URVASI

CG - VFX
MOTION TEASER
DI - COLOUR GREDING
MATT PAINTINGS
2D - 3D WORKS
WIRE REMOVAL
GREEN MATT STUDIO
EDITING
LYRICAL SONGS
SHORT FILMS
PHOTO SHOOT
TRAILERS
TITLES & BANNER
ANIMATION
DUBBING
TELUGU, TAMIL, HAINDI, MALAYALAM, KANNADA
SOUND EFFECTS
5.1 MIXING
BACKGROUND MUSIC
SONGS
MOVIE SUBTITLES
TELUGU, HINDI, TAMIL, KANNADA, MALAYALAM






www.cinemaabazar.com

# సినిమా బజార్

Telugu Cinema Daily e Paper

ఎడిటర్: చిక్కవరపు రాంబాబు | Cell: 8019014080 | rambabumediahouse@gmail.com | శుక్రవారం 24- జనవరి- 2025







## ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే చిత్రం 'డాకు మహారాజ్' : బాలకృష్ణ



నందమూరి బాలకృష్ణ తాజా చిత్రం 'డాకు మహారాజ్' సంక్రాంతి కానుకగా జనవరి 12న విడుదలై భారీ విజయాన్ని సాధించింది. బాబీ కొల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ సంయుక్తంగా నిర్మించాయి. ఈ సినిమా బాలకృష్ణ కెరీర్‌లోనే అత్యంత పెద్ద హిట్‌గా నిలిచింది. థమన్ అందించిన సంగీతం, విజయ్ కార్తీక్ విజువల్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అనంతపురంలో జరిగిన విజయోత్సవ వేడుకలో బాల కృష్ణ ప్రత్యేక గీతం పాడడం హైలైట్‌గా నిలిచింది.

## ఫిబ్రవరి 7 అందరం థియేటర్స్ లో దుల్లకొట్టేద్దాం



యువ సామ్రాట్ నాగ చైతన్య నటించిన 'తండేల్' ఫిబ్రవరి 7న విడుదల కానుంది. చందూ మొండేటి దర్శకత్వం వహించిన ఈ ప్రేమ, యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో సాయి పల్లవి హీరోయిన్‌గా నటించారు. దేవి శ్రీ ప్రసాద్ స్వరపరచిన హైలెస్సో హైలెస్సా పాటకు మంచి స్పందన వచ్చింది. నాగ చైతన్య, సాయి పల్లవి కెమిస్ట్రీ, శ్రేయ ఘోషల్, నకాష్ అజీజ్ వోకల్స్ పాటను ప్రత్యేకంగా నిలబెట్టాయి. ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ మాట్లాడుతూ, ఇది నాగ చైతన్య కెరీర్‌లో బెస్ట్ సినిమా అవుతుందని తెలిపారు.

## 'సంక్రాంతికి వస్తున్నాం'ను ట్రిపుల్ బ్లాక్ బస్టర్ చేసిన ఆడియన్స్ థాంక్ యూ: వెంకటేష్



విక్టరీ వెంకటేష్, అనిల్ రావిపూడి కాంబోలో వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' పొంగల్ బ్లాక్ బస్టర్‌గా నిలిచింది. దిల్ రాజు సమర్పణలో శిరీష్ నిర్మించిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ జనవరి 14న విడుదలై భారీ విజయాన్ని సాధిం చింది. భీమ్స్ సిసిరోలియో సంగీతం, వెంకటేష్ పెర్ఫార్మెన్స్, అనిల్ రావిపూడి టేకింగ్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. 230 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించిన ఈ చిత్రం అన్ని వర్గాల ఆడియన్స్‌ను మెప్పించింది. బుల్లి రాజు పాత్ర, పాటలు ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నాయి.

## 'లైలా' ఫ్యామిలీ అంతా కలసి ఎంజాయ్ చేసే క్లీన్ ఎంటర్ టైనర్: విశ్వక్ సేన్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్, ఆకాంక్ష శర్మ జంటగా రామ్ నారాయణ్ దర్శకత్వంలో వస్తున్న యూత్‌ఫుల్ ఎంటర్‌టైనర్ లైలా. సాహు గారపాటి నిర్మాణంలో రూపొందిన ఈ సినిమా ఫిబ్రవరి 14న విడుదల కానుంది. తాజాగా, ఇచ్చుకుందాం బేబీ అనే రెండో సింగిల్ విడుదలై యూత్‌లో వైరల్ అయింది. లియోన్ జేమ్స్ స్వరపరచిన ఈ పాటను ఆదిత్య ఆర్కే, ఎంఎం మానసి పాడారు. పాట విజువల్స్, లీడ్ పెయిర్ కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఫిబ్రవరి 1న రాయలసీమ మాస్ సాంగ్ ఓహెూ రత్తమ్మ రిలీజ్ కానుంది.



## సిద్ధూతో ఫ్యామిలీ స్టార్ డైరెక్టర్ సినిమా?



సిద్ధు జొన్నలగడ్డ ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నాడు. జాక్ (ఏప్రిల్ 10)లో వైష్ణవి చైతన్యతో, తెలుసు కదా (ఈ ఏడాది చివర్లో) సినిమాలు చేస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్‌లో కోహినూర్ కూడా వచ్చే ఏడాది విడుదల కానుంది. తాజాగా, పరశురామ్ కథకు సిద్ధు ఓకే చెప్పాడని, ఇది ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందనుందని తెలుస్తోంది. ఈ సినిమా సమ్మర్‌లో షూటింగ్ ప్రారంభం కానుంది.

## ఆ సినిమా ఎందుకు ఆగిపోయిందో చెప్పిన నిత్య



జయలలిత జీవితంపై నిత్యా మీనన్ ప్రధాన పాత్రలో రూపొందించాల్సిన ది ఐరెన్ లేడీ ప్రాజెక్ట్ ఆగిపోయింది. నిత్య ఇటీవల ఈ సినిమా రద్దుకు కారణాలు వెల్లడించింది. తలైవి మరియు క్వీన్ సిరీస్‌లు విడుదల కావడంతో అదే కథను మళ్లీ చూపించడం రిపీట్ అవుతుందనే భావనతో ప్రాజెక్ట్ నిలిపివేశామని తెలిపింది. నిత్య ఈ ప్రాజెక్ట్‌పై ఎంతో ఆశపడ్డా, పరిస్థితుల దృష్ట్యా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

## ప్రశాంత్ వర్మ నెక్ట్స్ ప్లానేంటి?



హనుమాన్తో పాన్ ఇండియా క్రేజ్ పొందిన ప్రశాంత్ వర్మ ప్రస్తుతం కొత్త ప్రాజెక్టులపై దృష్టి సారిస్తున్నాడు. జై హనుమాన్ సీక్వెల్ ఇంకా ప్రారంభం కాకపోవడంతో, తన రచనలో మహాకాళిను వేరే దర్శకురాలితో తెరకెక్కించనున్నాడు. మోక్షజ్ఞ డెబ్యూ సినిమా వాయిదా పడటంతో, తదుపరి ప్రాజెక్ట్‌పై స్పష్టత లేదు. meanwh ile, ఆయన జై హనుమాన్ ప్రీ ప్రొడక్షన్ పనులు కొనసాగిస్తూ, నెక్స్ట్ స్టెప్‌కు సిద్ధమవుతున్నారు.